

మొయినాబాద్ : విద్యుత్ దీపాలతో ముస్తాబైన మెథడిస్ట్ చర్చి



మొయినాబాద్ :మెథడిస్ట్ చర్చి ముందు ఏర్పాటు చేసి పశువుల పాక.. ఏసయ్య జన్మస్థలం


# ఏసయ్య మందిరం.. నయన మనోహారం

- దేదీప్యమానంగా ముస్తాబైన చర్చీలు
- విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు

మొయినాబాద్, డిసెంబర్ 24 : లోకరక్షకుడి అవతరణ వేడుకలు కనుల పండుగలా నిర్వహించేందుకు ఏసయ్య మందిరాలను నయన మనోమరంగా అలంకరించారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించడానికి క్రైస్తవ బంధువులు సిద్ధమయ్యారు. క్రైస్తవులకు అతిపెద్ద పండుగ క్రిస్మస్ వేడుకలు కావడంతో ఏసయ్య మందిరాలను దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో చర్చిలను ముస్తాబు చేశారు. మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్న మెథడిస్ట్ చర్చి సుమారుగా 65 ఏండ్ల క్రితం నిర్మాణం చేపట్టారు. మండలంలోనే అతి పెద్దగా అవతరించిన చర్చిని ఎంతో సుందరంగా అలంకరించారు. సోమవారం క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే మండల పరిధిలోని సురంగల్, శ్రీరాంనగర్, కనకమామిడి, చిన్నషాపూర్. తోలుకట్టా, పెద్దమంగళారం, అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్, ఎన్కేపల్లి, అమమ్డాపూర్, చిలుకూరు, చిన్నమంగళారం, నాగిరెడ్డిగూడ, ఎల్కగూడ, అప్పారెడ్డిగూడ, ముర్తుజాగూడ గ్రామాల్లో వేడుకలను జరుపుకోవడానికి చర్చిలను ముస్తాబు చేశారు.

**షాద్‌నగర్‌టౌన్ :** క్రైస్తవుల ప్రముఖ పర్వదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని చర్చిలను ముస్తాబు చేశారు. ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా చర్చిలను వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పట్టణంలోని జియోన్ ఎంబీ చర్చి, న్యూ అఫోస్ పూల్ చర్చి, బాపిస్టు, యేసుక్రీస్తు ప్రార్థన మందిరం, ఎబ్రాన్ చర్చిలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. జియోన్ ఎంబీ చర్చి వద్ద ప్రత్యేకంగా విద్యుత్ నక్షత్రాన్ని ఏర్పాటు చేశారు. చర్చిల్లో పాస్టర్స్ యేసుక్రీస్తు జీవితం, సాంస్కృతిక కార్యక్రమాలు, యేసుప్రభువు జీవిత చరిత్రపై చిన్నారుల నాటక ప్రదర్శన, క్రిస్మస్ కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివిధ చర్చిల పాస్టర్లు తెలిపారు.

# మంచే మసకేసింది



షాద్‌నగర్: బైపాస్‌రోడ్డులో లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు



మొయినాబాద్: మంచు మబ్బుల్లో నుంచి బయటకు వస్తున్న భాస్కరుడు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 24: షాద్‌నగర్ పట్టణాన్ని ఆదివారం పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో చలితీవ్రత అధికమవుతున్నది. పొగమంచు కమ్ముకోవడంతో షాద్‌నగర్ బైపాస్‌రోడ్డులో వాహనదారులు లైట్లు వేసుకుని వాహనాలను నడిపారు. ఉదయం ఏడున్నర ప్రాంతంలో రైళ్ల సిగ్నల్స్ పొగమంచులో కనిపించక లైట్లు వేసుకొని రాకపోవలు సాగించాయి.

**మొయినాబాద్ :** చల్లటి చలి... కమ్మేసిన మంచు దుప్పటితో రోడ్డు మీద వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దట్టమైన పొగ మంచుతో పాటు చల్లటి చలి ఉండటంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొన్నది. వృద్ధులు, పిల్లలు చలితో వణికిపోయారు.

**శంకర్‌పల్లి :** మండల పరిధిలో ఉదయం 9 గంటలైనా మంచు దుప్పటి తొలగి పోలేదు. మంచు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు ఉదయం వేళలో బయటకు రావడానికి జంకుతున్నారు.

**కడ్తాల్ :** మండల పరిధిలో పొగమంచు కమ్మేసింది. ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొగ మంచుకు వాహనదారులు లైట్లు వేసుకొని రాకపోకలు కొనసాగిచారు.



కడ్తాల్ : గుర్లకుంట చెరువుపై కమ్మేసిన పొగమంచు



షాద్‌నగర్: పట్టణంలో కురుస్తున్న పొగమంచు



మొయినాబాద్: సురంగల్‌లో ..

## 30న బహిరంగ వేలం

చేవెళ్లటౌన్, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని ఆయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఉన్న 180 గజాల ఖాళీ స్థలం, షాపులను లీజుకు ఇచ్చేందుకు ఈ నెల 30న బహిరంగ వేలం వేయనున్నట్లు ఈవో నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి 2026 డిసెంబర్ 31 వరకు ఖాళీ స్థలం, షాపుల్లో వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి నెల అద్దె (లీజు)కు ఇచ్చేందుకు ఉదయం 11 గంటలకు వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఖాళీ స్థలానికి రూ.10వేలు, ఒక షాపునకు రూ.5వేల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

యాచారం, డిసెంబర్ 24 : ద్విచక్ర వాహనం అదుపు తప్పి విద్యుత్తు స్తంభానికి ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. సీఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు.. మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన బైకని అశోక్ (32) కందుకూరు నుంచి ద్విచక్ర వాహనంపై కుర్మిద్ద గ్రామానికి వస్తున్నాడు. మీర్‌ఖాన్‌పేట శివారులోని పెద్దమ్మగుడి ఆలయం సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి బలంగా విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జీవీఆర్ కాలనీ అధ్యక్షుడిగా రామ్మోహన్‌రావు



జీవీఆర్ కాలనీ నూతన కమిటీ సభ్యులు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 24: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని జీవీఆర్ కాలనీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. రెండు ప్యానెళ్లు పోటీ పడటంతో ఓటింగ్ నిర్వహించారు. అధ్యక్షుడిగా రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులుగా సుజాత, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్‌గౌడ్, కోశాధికారిగా నాగేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రామ్మోహన్‌రావు అన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి కుమార్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు K. Narsimulu S/o Laxmappa, age 25 years, Occ: Business, R/o H.No.1-32/1, Lingareddipalli Village, Damargidda Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** Laxmapa S/o Papanna, age 50 years, Occ: Business, R/o Thotluru Village, Yadgiri Tq & Dist. Karnataka **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plot bearing Plot No.2 (D-Block), admeasuring 200 Sq.Yrds., out of Sy.No.150 situated at Dream City, at Antharam 'B' Village, Tandur Mandal, Vikarabad Dist., which is bounded as under : **East:** Plot No.3, **West:** Plot No.1, **North:** 33 Ft. Wide Road, **South:** Plot No.11

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Topoji Srinivas Reddy S/o Late Venkat Reddy, age 34 years, Occ: Agri., R/o H.No.5-65, Kandenpalli Village, Peddamul Mandal, Vikarabad Dist., **Applicant/ Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Residential house bearing H.No.2-15, Assessment No.115, constructed in plot admeasuring 296.66 Sq.Yrds., RCC Plinth area 1363 SFT., situated at Kandenpalli Village Shivara of Peddemul Mandal, Vikarabad Dist., which is bounded as under : **East:** House of Vadla Anjaneyulu & P. Laxma Reddy, **West:** SC Colony Road, **North:** Main Road, **South:** Huse of G. Anandamma

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Rathod Laxmi Bai @ Laxmibai Chander Rathod W/o Rathod Chander Naik, age 31 years, Occ: Agri., R/o Chettupalli Thanda, H/o Chilmulmailaram Village, Bomraspet Mandal, Mahabubnagar Dist. **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plot bearing Plot No.10, admeasuring 200 Sq.Yrds., out of Sy.No.1181/a1, 1181/a2, 1181/E1, 1181/E2 situated in Sun City Phase II, at Kodangal Village Shivar, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under : **East:** Plot No.7, **West:** 33 Ft. wide road , **North:** Plot No.09, **South:** Plot No.11.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

